ANDHRA JYOTHI

AUG 23 1987

మండలంలోని 'తరిమెల' గ్రామ ఉలం ఈ నెల 15వ తేదీన సబ్సిడీ బియ్యం సంపిణీ ... స్థానికులు తీసికెళ్ళకపోవటంతో ఆ కోటన మూటను అలాగే వుంచారని తెలిసింది.

# ద్రాక్ష రైతులకు జాగ్రత్తలు

అనంతపురం, ఆగష్టు 22 (స్టాఫ్ మ్యాన్)—ప్రస్తుతం వాతావరణం మేఘావృతంగా వున్నదని, ఈ సమయంలో ద్రాక్ష తీగెలను కత్తిరించడం ద్రాక్ష పంటకు అనుకూలంగా వుండదని ద్రాక్షపంట సలహాదారుడు శ్రీ సుధాకరరావు రైతులకు సూచించారు. ఇప్పుడు కత్తిరిస్తేపూతలు తక్కువగా వచ్చే అవకాశం వుందని ఆయన అన్నారు. అప్పుడే కత్తిరించిన ద్రాక్ష పైరుకు వర్షాలవల్ల 'డేనీ' తెగులు వచ్చినట్టు తనకు సమాచారం అందిందని, దాని నివారణకు "పైటాలాక్సిన్-84" అనే మందు వాడాలని ఆయన సలహా ఇచ్చారు. మందు వాడకపోతే ఆ తెగులువల్ల పంటకు విపరీతంమైన నష్టం కలిగే ప్రమాదంవుందని, ఈ విషయంలో రైతులు జాగ్రత్తగా వుండాలని ఆయన అన్నారు.

ఈ వాతావరణంలో "దానిమ్మ"ను కూడా పంటకు విడవడం మంచిది కాదని ఆయన అన్నారు.

## తరిమెలలో 'దేశం' సమావేశం

శింగనమల, ఆగష్టు 22 (స్టాఫ్ మ్యాన్): శింగనమల మండలంలోని తరిమెల గ్రామంలో ఆదివారం సాయంత్రం తెలుగు దేశం పార్టీ మండల సమావేశం జరుగుతుందని శింగనమల మండల దేశం పార్టీ కన్వీనర్ కె.జయసూర్యరెడ్డి తెలిపారు.

ఈ సమావేశానికి రాష్ట్ర వ్యాయశాఖ మంత్రి నర్సేగౌడు జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షుడు లింగారెడ్డి, శింగనమల ...